నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ శుక్రవారం 01-10-2021 సంపుటి : 17 సంచిక : 152 పేజీలు : 04 రూ॥ 3.00

## మల్లన్నా ..మాటలు మర్చినవా..?

- అంగీ లాగు తప్ప మల్లన్నకేం వద్దంటివి...?
- అక్రమార్కులని తిట్టినోళ్ల చెంతకు చేరితే ప్రజల సంగతేంది..?
- అందరూ అందరే...అందరి దారి స్వార్ధమే!
- ఈటెల చేరితే తప్పన్న మల్లన్నకు బిజెపి ఎందుకు?



రేపటి మీ నేటిధాత్రి దిన పత్రికలో

# మత్తే మానవ రూపే

- యువతే ఆధారంగా అక్రమ దందా
- ఫోన్ చేస్తే గంజాయి వచ్చేలా సౌకర్యాలు
- ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్న యువత
- మండలంలో మారుమూల గ్రామ వ్యాపారవేత్త దొంగ దందా
- 'రవి' అస్తమిస్తే చాలు జోరందుకుంటున్న వ్యాపారం
- ఏజెన్సీ ప్రాంతాల నుండి నెక్కొండకు రవాణా




**బ్యూరో (నెక్కొండ), నేటిధాత్రి:** మత్తు మండలంలో విరివిహారం చేస్తుంది. రేపటి భవిష్యత్తు తరానికి అక్రమ సంపాదన అనే చీడ పట్టి జీవితాలను సరవనాశనం చేస్తున్నదని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా గంజాయి చాపకింద నీరులా పారుతుంది మత్తు లేకుంటే మానవ జన్మ లేదన్నట్టుగా నెక్కొండలోని యువత తయారైందనే చర్చ మండలంలోనే గాక చుట్టు పక్కల గ్రామాల్లో జోరుగా సాగుతున్నది. ఒకప్పుడు గంజాయి అంటే ఏ మాత్రం అవగాహన లేని పల్లెలు ఇప్పుడు దాదాపు గంజాయి అనే మాటను నిత్యం వినాల్సి , కనాల్సిన పరిస్థితులు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. గంజాయి అంతలా అందుబాటులోకి వస్తున్నదని తెలిసినప్పటికి ఎలాంటి శక్తి ఈ అక్రమ ముఠాను అడ్డుకోవడం లేదనే తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. అక్రమ వ్యాపార కార్యక్రమాలను అడ్డుకోవడం అటుంచితే వారికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తుండడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. మాట్లాడితే అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామనే అధికారులు గంజాయి ఈ స్థాయిలో పెట్రేగిపోతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే అంతకంతకు ముఠా ఆగడాలు ,అమ్మకాలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్నాయని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని కొంతమంది వ్యక్తులు ఈజీ మనీ కోసం,అధిక సంపాదనతో అత్యంత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే తాపత్రయంతో ప్రజల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమకు కావలసింది సంపాదనే కానీ సాంప్రదాయాలు వదిలి దొడ్డిదారి సంపాదనకు పాల్పడుతున్నారు. మండలంలోని మారుమూల గ్రామ పంచాయతీలను ఎంచుకుని నెక్కొండ కేంద్రం నుండి మారుమూల గ్రామాలకు గంజాయి తరలించి యువతను టార్గెట్ చేస్తున్నారు. విధ్యార్థులే లక్ష్యంగా కళాశాలలు ,పాఠశాలలకు సమీప రహస్య ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా మండలంలో ఓ గ్రామానికి చెందిన యువకుడు గంజాయి వ్యాపారవేత్త మారుమూల గ్రామమైన ఓ గ్రామం సరిహద్దుల్లోని గుట్టల్లో వాకింగ్ చేసుకుంటూ ఎవరికీ అనుమానం రాకుండా ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు విక్రయాలు జరిపిస్తూ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. కొంతమంది ఇది వరకు వారిపై గంజాయి కేసులు ఉన్నప్పటికీ ఈ మాత్రం కూడా చట్టపరమైన చర్యలకు లొంగకుండా వారి కార్యకలాపాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. వీరి కార్యకలాపాలకు ఎదురు తిరిగిన వారిపై సైతం దాడులకు దిగుతున్నారని నెక్కొండ ప్రజలు వాపోతున్నారు. ఈ గంజాయి ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల నుండి నెక్కొండకు రోడ్డు మార్గం ద్వారా మరియు రైలు మార్గం ద్వారా చేరుకొని నెక్కొండ రైల్వే స్టేషన్ అడ్డాగా చేసుకొని చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో యువతకు అధిక ధరకు అమ్ముతూ తమ దందాలను కొనసాగిస్తున్నారు. నెక్కొండ వాణిజ్య వ్యాపారాలకు దిక్సూచిగా ఉండడంతో రోడ్డు మార్గం ద్వారా చుట్టుపక్కల మండలాలకు చేరుతుండటం ప్రజలను ఇప్పుడు మరింత ఆందోళన కలిగించే అంశంగా మారింది.

# సర్కార్‌కు భారీ జరిమానా

### పర్యావరణ అనుమతుల ఉల్లంఘనలకు రూ.3.70 కోట్ల జరిమాన

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పై పరిశీలనకు ఏర్పాటైన సంయుక్త కమిటీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు నివేదిక సమర్పించింది. ఈ ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టుగా పనులు చేపట్టారని సంయుక్త కమిటీ ధృవీకరించింది. తప్పుడు నివేదిక అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి జరిమానా విధించాలని కమిటీ సిఫార్సు చేసింది. పర్యావరణ అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ. 3 కోట్ల 70 లక్షల జరిమానా చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని సిఫార్స్ చేసింది. పర్యావరణ అనుమతులు లేకుండానే అన్ని పనులు చేపట్టిందని కమిటీ తేల్చింది. గతంలో పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేకుండానే తెలంగాణ ప్రభుత్వం సాగునీటి పనులు చేపట్టిందని ఏపీ ప్రభుత్వం, రైతులు ఎన్జీటీని ఆశ్రయించారు. దీనిపై నిజనిర్ధారణ కోసం ఎన్జీటీ సంయుక్త కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి నివేదికను ఎన్జీటీకి అందజేసింది. ఈ ప్రాజెక్టు పనుల్లో పర్యావరణ ఉల్లంఘనలు చాలా జరిగాయని, పర్యావరణ పరిహారం కోసం రూ. 3.7 కోట్లు చెల్లించేలా తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ సంయుక్త కమిటీ నివేదికలో స్పష్టం చేసింది.

National Green Tribunal

# పంజాబ్‌లో మరో కొత్త పార్టీ

### మాజీ సీఎం అమరేందర్ చేయనున్నట్లు సమాచారం



**చండీఘడ్ (పంజాబ్),నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ మరో 15 రోజుల్లో కొత్త రాజకీయ పార్టీ స్థాపించే అవకాశాలున్నాయని సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వైఖరితో విసిగిపోయిన అమరీందర్ సింగ్ పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇటీవల రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసిన అమరీందర్ ఇటీవల ఢిల్లీలో అమిత్ షాతోపాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌లతో భేటీ అయ్యారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అమరీందర్ కొత్త పార్టీ ఏర్పాటు కోసం తన మద్ధతుదారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

పంజాబ్ రాష్ట్రానికి చెందిన 12 మంది కాంగ్రెస్ నాయకులు అమరీందర్ సింగ్ తో టచ్‌లో ఉన్నారని సమాచారం. అమరీందర్ పెట్టబోయే కొత్త పార్టీలో అతని మద్ధతుదారులైన కాంగ్రెస్ నేతలు చేరతారని అంటున్నారు. పంజాబ్ రాష్ట్రంలో ఇటీవల కొందరు రైతు సంఘం నాయకులను కూడా కలిసే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రిగా నిష్క్రమించిన తర్వాత ఆయన బీజేపీలో చేరడంపై ఊహాగానాలు చెలరేగాయి. అయితే గురువారం తాను బీజేపీలో చేరడం లేదని, కానీ కాంగ్రెస్‌తో కూడా కలిసి ఉండడం లేదని అమరీందర్ సింగ్ స్పష్టం చేశారు. తాను ఇకపై కాంగ్రెస్ పార్టీలో భాగం కాదని, రాబోయే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో నవజ్యోత్ సింగ్ సిద్ధూ గెలవకుండా చూసుకుంటానని కూడా చెప్పారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన తాజా రాజకీయ పరిణామాలతో పంజాబ్ లో కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంక్షోభంలో పడింది.

# ఎయిర్ ఇండియా సొంతం చేసుకున్న టాటా సన్స్




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** దేశీయ విమాన దిగ్గజమైన ఎయిర్ ఇండియాను టాటా సన్స్ కొనుగోలు చేయనుంది. పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా ఎయిర్ ఇండియాను కొనుగోలు చేయడానికి టాటా సన్స్ తుది బిడ్ ను గెలుచుకు ందని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. స్పైస్ జెట్ ప్రమోటర్ అజయ్ సింగ్ కూడా బిడ్ వేసినప్పటికి, టాటాసన్స్ ఎయిర్ ఇండియా కొనుగోలు కోసం అధిక ఆఫరును సమర్పించారని అధికారులు చెప్పారు. టాటా సన్స్ సమర్పించిన బిడ్ ప్రభుత్వ కమిటీ నిర్ణయించిన కనీస ధర కంటే 3000 కోట్ల రూపాయలు ఎక్కువ అని సమాచారం.

ఎయిర్ ఇండియా పట్ల టాటాకు మక్కువ ఉన్నందున,దీని విస్తరణకు పెద్దమొత్తంలో డబ్బును టాటా సన్స్ పెట్టే అవకాశం ఉందని ఎయిర్ ఇండియా మాజీ డైరెక్టర్ జితేంద్ర భార్గవ చెప్పారు. హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం టాటా సన్స్ బిడ్ కు ఓకే చెప్పినా దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ తుది ప్రకటన చేయాల్సి ఉంది. భారీనష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియా టాటాల చేతుల్లోనైనా లాభాల బాట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# డిగ్రీ,పీజీ కోర్సుల ప్రవేశ గడువు పెంపు



**హైదరాబాద్,నేటిధాత్రి:** డా. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ(బి.ఏ, బికాం, బీ.ఎస్సీ), పీజీ (బిఎల్ఐఎస్సి, ఎంఎల్ఐఎస్సి పీజీ డిప్లోమా, పలు సర్టిఫికెట్) కోర్సుల్లో చేరడానికి ఆలస్య రుసుము 200 రూపాయలతో చివరి తేదీ అక్టోబరు 13వ తేదీ వరకూ పొడిగించినట్టు విశ్వ విద్యాలయ అధికారులు ఒక ప్రకనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు , ఫీజు ఇతర వివరాలను సంస్థ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929570/ 580 లేదా 040-23680290/291/294/295 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# 82,491 కీ.మీ. మేర ప్లాంటేషన్



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** కాంపా నిధులు కేంద్ర ప్రభుత్వానివి కావు. 100 శాతం అది రాష్ట్రాల డబ్బులు మాత్రమే అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో హరితహారంపై స్వల్పకాలిక చర్చ చేపట్టిన సందర్భంగా సభ్యులు మాట్లాడిన అనంతరం సీఎం కేసీఆర్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటి ప్రాజెక్టులు, రోడ్లకు, లేదా ఇతర అవసరాల కోసం అటవీ భూములను కొనుగోలు చేస్తాం. అడ్వాన్స్ కింద రాష్ట్రాలు కేంద్రానికి డబ్బులు చెల్లించాలి. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కేంద్రం వద్ద జమ చేసిన డబ్బు రూ. 4675 కోట్లు. ఇవి మనం కట్టిన డబ్బులే. కేంద్రానిది నయా పైసా కూడా లేదు. అయితే మోదీని కలిసి కాంపా నిధులు విడుదల చేయాలని కోరాం. మొత్తానికి 4 సంవత్సరాల తర్వాత విడుదల చేశారు. అయితే మనకు ఇచ్చే నిధుల్లో 10 శాతం కేంద్రం కట్ చేస్తుంది. మొత్తం ఇవ్వాలని అడిగాం. పరిశీలన చేస్తామని కేంద్రం చెప్పింది.

కాంపా నిధుల్లో భాగంగా రాష్ట్రానికి రూ. 3,109 కోట్లు నిధులు విడుదల చేశారు. ఇందులో రూ. 1320 కోట్లు ఖర్చు పెట్టాం. నరేగా కింద రూ. 3673 కోట్లు ఖర్చు చేశాం. హెచ్ఎండీఏ ద్వారా రూ. 367 కోట్లు, జీహెచ్ఎంసీ ద్వారా రూ. 83 కోట్లు ఖర్చు చేశాం. నర్సీరల పెంపకం, ఏర్పాటు, కూలీలు, మొక్కల సరఫరా, నీటి రవాణాకు ఖర్చు చేశాం. నిధుల దుర్వినియోగం జరగడం లేదు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం కోసం రూ. 6,555 కోట్లు ఖర్చు చేశామని కేసీఆర్ వెల్లడించారు.

మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ కింద 67,276 కి.మీ. ఆర్ అండ్ బీ కింద 28,080 కి.మీ. నేషనల్ హైవేస్ కింద 4 వేల కి.మీ. ఉన్నాయి. అన్నీ కలిపితే 1,00,156 కి.మీ. మేర రోడ్ లెంత్ ఉంది. ఇందులో 82491 కి.మీ. మేర ప్లాంటేషన్ చేశారు. పంచాయతీరాజ్ కింద 59 వేల కిలోమీటర్లు కవర్ చేశారు. ఆర్ అండ్ బీ వారు 8652 కి.మీ. మేర మొక్కలు నాటారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అధికారులు.. జాతీయ రహదారులపై మొక్కలు నాటి, వారి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు అని సీఎం కేసీఆర్ తెలిపారు.

# నామినేషన్ వేసిన గెల్లు




**కరీంనగర్ ,నేటిధాత్రి:** హుజూరాబాద్ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. మొదటి రోజైన శుక్రవారం టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ తన నామినేషన్ పత్రాలను ఆర్డీఓ కార్యాలయంలో సమర్పించారు. ఆయన వెంట రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి వెళ్లారు. కాగా ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ దర్గాలో, ఇల్లందకుంటలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నేరుగా హుజూరాబాద్ ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్న గెల్లు శ్రీనివాస్.. ఆయన తల్లిదండ్రులు లక్ష్మి, మల్లయ్యల ఆశీర్వాదం తీసుకుని నామినేషన్ దాఖలకు వెళ్లారు. నామినేషన్ దాఖలు తర్వాత మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన తనను ఉద్యమ బిడ్డగా గుర్తించి సీఎం కేసీఆర్ అవకాశం ఇచ్చారని, ఆయన ఆశీర్వాదంతో నామినేషన్ దాఖలు చేశానని అన్నారు. హుజూరాబాద్ ప్రజలు తనని ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# ఉద్యోగాలిస్తేనే నిజమైన అభివృద్ధి



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఆర్థిక పురోగతితో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటీ పురోగతిపై తమకు భిన్నాభిప్రాయాలు లేవని జీవన్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో 4.7 శాతం నిరుద్యోగ యువత ఉన్నారని, రాష్ట్రంలో 10 వేలకు పైగా పరిశ్రమలు మూత పడ్డాయని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు వీటిలో 350 మాత్రమే తెరిపించారని జీవన్‌రెడ్డి తెలిపారు.

# నామినేషన్ ఉపసంహరించుకున్న బండ్ల గణేష్



**హైదరాబాద్,నేటిధాత్రి:** నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ 'మా' ఎన్నికలకి సంబంధించి తాను దాఖలు చేసిన నామినేషన్‌ని ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా తెలియజేశారు. 'నా దైవ సమానులు, నా ఆత్మీయులు, నా శ్రేయోభిలాషుల సూచన మేరకు నేను జనరల్ సెక్రటరీ నామినేషన్ ఉపసంహరించుకున్నా' అని పేర్కొన్నారు. ప్రకాశ్‌రాజ్, శ్రీకాంత్‌తో దిగిన ఫొటోని పంచుకున్నారు. కొన్ని కారణాల వల్ల ప్రకాశ్‌రాజ్ ప్యానల్ సిని'మా'బిడ్డలం నుంచి గణేశ్ బయటకి వచ్చేసిన సంగతి తెలిసిందే. దాంతో జనరల్ సెక్రటరీ పదవి కోసం ఇండిపెండెట్‌గా పోటీ చేయలనుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల నామినేషన్ వేశారు. ఇప్పుడు దాన్ని ఉపసంహరించుకోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అక్టోబరు 10న జరగనున్న ఈ ఎన్నికల్లో అధ్యక్ష పీఠం కోసం మంచు విష్ణు, ప్రకాశ్‌రాజ్, సీవీఎల్ నరసింహారావు పోటీ పడు తున్నారు.

# ఈదారి నరకానికి దగ్గర దారి

- 40ఏండ్లుగా రోడ్డు ఇదే పరిస్థితి
- వర్షాకాలంలో మరీ అద్వాన్నం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు
- మండలానికి ఆమడ దూరంలో ఉన్న పెద్ద తోగూ గ్రామం
- మా రోడ్డు బాగు చేయమని మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు





**భద్రాద్రి కొత్తగూడెం గుండాల నేటిధాత్రి:** గుండాల మండలాన్ని కి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముత్త పురం గ్రామ పంచాయతీ లోని పెద్ద తోగూ గ్రామం వెళ్లే రోడ్డు వర్షం పడితే రోడ్డు పై కాలు పెటలేనివరిస్తితి నెల కొంది.వర్షాన్ని కి రోడ్డు అక్కడక్కడా కోతకు గురయింది. పంట చేన్లకు వెళ్లే రైతులు ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే చాలా ఇబ్బందులు కు గురవుతున్నారు. బైక్ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక రైతులు ట్రాక్టర్లు పై పోవాలంటే పోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో పాలించిన పాలకులు ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండటం తో నేడు పెద్ద తోగూ గ్రామానికి ఈ పరిస్తితి వచ్చిందనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.గత40ఏండ్లుగా పెద్ద తోగూ గ్రామం పరిస్తితి ఇంత దారుణంగా ఉన్న కూడా స్థానిక ఎమ్మెల్యే కూడా పట్టించుకోకుండా మా గ్రామాన్నీ అభివృద్ధి కి దూరంగా పెడుతున్నారనీ అక్కడ ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికపుడు గుర్తుకు వచ్చే మా గ్రామం నేడు సరైన రోడ్డులేక ఇబ్బందులు పడుతుంటే ఏ నాయకుడు మా గ్రామంవంక చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కుల రక్కసికి వ్యతిరేకంగా పోరాడుదాం

**భద్రాద్రికొత్తగూడెం గుండాల నేటిధాత్రి :** జ్యోతిబా పూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 149వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపులో భాగంగా ఈరోజు గుండాల మండల కేంద్రంలో కుల రక్కసి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి లు మాట్లాడుతూ గత 149 సంవత్సరాల క్రితం జ్యోతిబాపూలే కుల వివక్షతకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ స్థాపించి కుల వివక్షత, కుల పీడన,హిందూ బ్రాహ్మణీయ భావజాలం కి వ్యతిరేకంగా చివరి వరకు నిలబడి ప్రజల పక్షాన పోరాడారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం అని చెప్పుకుంటున్న ఈ దేశంలో నేటికి కుల వివక్షత కొనసాగుతుందని, ఈ కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి అరెం నరేష్,గడ్డం లాలయ్య, బచ్చల సారన్న, ఈసం మంగన్న, పెండ్లికట్ల పెంటన్న,దుగ్గి రియాజ్, ఈసం కృష్ణన్న, సుతారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం మానవాళికి సన్మార్గం



**సిద్దిపేట నేటిధాత్రి:** గాంధీ జయంతి 2 అక్టోబర్ ను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో శుక్రవారం, మహాత్ముని మార్గం మానవజాతికి సన్మార్గం, చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,హొమహాత్ముడు మొహన్ దాస్ కరంచంద్ గాంధీ లేని స్వాతంత్ర్య భారత దేశాన్ని ఊహించలేమని, అతడు నమ్మిన సత్యమేవజయుతే ప్రతిపాదించిన అహింస సత్యాగ్రహం భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి ప్రపంచ దేశాలకు మార్గ దర్శకుడైనాడని మహాత్ముని అడుగుజాడలే మానవ జాతి మనుగడకు ఐక్యతకు ఉప యోగపడే సన్మార్గం. ప్రతి మనిషి మనిషిగ బతుకేందుకు అహింస, సత్యాగ్రహం, మానవతా ఆయుధాలు, మానవాళికి రక్షణ కవచాలు. ఆతడు చూపిన సన్మార్గం బోధనలు ప్రతి భారతీయునికి ప్రపంచ దేశాలకు శిరోధార్యం. గాంధీ జయంతిని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచంలోనే అత్యంత ఉత్తమ మైన దేశం శాంతి, ఐక్యత, లౌకికత్వం, సహజీవనంతో భారతదేశం వర్ధిల్లాలని యువత కంకణ బద్దులు కావలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం మైనార్టీ నేత ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ సభను జయప్రదం చేయండి



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టినటువంటి ప్రజా సంగ్రామ యాత్ర మొదటి విడత ముగింపు కార్యక్రమం హుస్నాబాద్ లో నీ అంబేద్కర్ సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు స్మృతి ఇరానీ విచ్చేస్తున్నారు కావున మండలంలోని కార్యకర్తలు మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు బూత్ అధ్యక్షులు వివిధ మోర్చా ల అధ్యక్ష కార్యదర్శులు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని కోరుచు న్నాము.

# పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్పల్లి, నేటి ధాత్రి:** కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోనల్ ఇంచార్జ్ రాహుల్ ప్రదీప్ అమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు, పాత్రికేయుడిగా సమాజానికి సేవలందిస్తున్న రాహుల్ కుటుంబానికి నేను అండగా ఉంటానని, ఎప్పుడైనా ఎలాంటి అపద ఉన్న నేనున్నా అని వారి కుటుంబానికి బరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు రవీందర్ రెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నా రు.

# సభను విజయవంతం చేయండి



**భీమదేవరపల్లి నేటిధాత్రి:** ప్రజా సంగ్రామ యాత్ర గత 33 రోజులుగా పాదయాత్ర హైదరాబాద్ భాగ్యలక్ష్మి టెంపుల్ నుంచి పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సంక్షేమం కోసం నిరుద్యోగుల కోసం రైతుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం వెనుకబడుతున్న తెలంగాణ కోసం ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేస్తూ హుస్నాబాద్ లో భారీ గా లక్ష మంది మద్దతుతో రోడ్ షో చేస్తూ ముగింపు యాత్ర విజయవంతం చేయాలని పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లు గుండెల్లి సదానందం. గోదాల సంపత్. గండు సారయ్య. ఊసకోయిల కిషన్. పెద్ది కిషన్ రెడ్డి. తాళ్లపల్లి సతీష్. చిదురాల రమేష్. బొల్లంపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సమస్యలను పరిష్కారించాలి



**రామన్నపేట నేటిధాత్రి యాదాద్రి జిల్లా:** భవన నిర్మాణ కార్మిక సంఘం( ఏఐటియుసి) మండల కార్యవర్గ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులుదుర్యోదన్, యాదయ్య లు మాట్లాడుతూ, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, 1000 కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డు లో కలిగిన నిధులను, వెల్ఫేర్ బోర్డులో ఉన్న వేలకొద్ది క్లైమ్స్ ని రికవరీ చేయడం కోసం విడుదల చేయాలి.. రాష్ట్ర సంక్షేమ బోర్డులో అర్హులైన కార్మిక సంఘాల నాయకులను నియమించాలని అప్పుడే మా సమస్యలేమిటో వారికి అర్థం అవుతాయని, ఖాళీగా ఉన్న ఏఎల్వో, ఏసిఎల్, డీసిఎల్ , సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5000/- రూపాయల ఫించను ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 1000000/- లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.... సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను భవన నిర్మాణ కార్మికుల కోసం మాత్రమే ఖర్చు చేయాలని వారు కోరారు.. ఈ సమావేశంలో కందుకూరి దుర్యోదన్, నంగునూరి యాదయ్య, పెండెం నర్సింహ్మా, కూనూరు సుధాకర్, పర్సా సుదర్శన్, ఊట్కూరి శంకర్, బచ్చల రమేష్, నకరగంటి శంకర్, నకరగంటి యాదయ్య, గాలయ్య, బాషా తదితరులు పాల్గోన్నారు.

# విచారణను నిర్లక్ష్యం చేస్తున్న డిపిఓ

- మూడు నెలలైనా విచారణ ఇంకెన్నాళ్ళు.?
- జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ చేపట్టాలి.
- లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం ఏబీవీపీ డిమాండ్.



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో అభివృద్ధి నిధుల పేరుతో అవకతవకలు జరిగాయని మూడు నెలల కిందట జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటి వరకు విచారణ పేరుతో నిర్లక్ష్యం చేస్తున్న డిపిఓ పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ రాజ్కుమార్ డిమాండ్ చేశారు, ఇంకా విచారణ పేరుతో రోజులు గడించడం వెనక చిట్యాల కు చెందిన కొంత మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల హస్తం అధికార పార్టీ చెప్పు చేత ల లో జిల్లా పంచాయతీ అధికారి. ఇప్పటి వరకు 3 నెలలు పూర్తి ఐన ఇప్పటి వరకు చేసిన విచార ఎంటి. అని అన్నారు సామాన్య పౌరుడిగా పిర్యాదు చేస్తేఇంత నిర్లక్ష్యమా చిట్యాల లో కొంత మంది అధికార పార్టీ నేతలు పద్దతి మార్చు కోని అవినీతి పై మేము చేసే పోరాటానికి బాసట గా ఉండాలి.లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవు. అని అన్నారు వెంటనే ఈ గ్రామ పంచాయతీ నిధులపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ ను రాజకీయ నాయకుల హస్తం లేకుండా పారదర్శకంగా. ఉండేలా మరియు నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి పై చర్యలు తీసుకోవాలని చూడాలని డిమాండ్ చేస్తున్నాం. అని అని రాజు కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల నాయకులు అజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బతుకమ్మ చీరల పంపిణీ



**దుగ్గొండి, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు గాను 13203 చీరలు వచ్చాయని తెలిపారు. చీరల పంపిణీ కార్యక్రమం అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా బతుకమ్మ చీరలు శుక్రవారం మండలానికి చేరుకోగా అధికారులు మండల కార్యాలయంలో భద్రపరిచారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో శ్రీధర్ గౌడ్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు చేశాను



ఎం ఎల్ఎ చల్లా ధర్మారెడ్డికి మరియు మండల అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తూ న్నాను.

**నడికూడ నేటిధాత్రి:** మండలంలోని కౌకొండ గ్రామ ఒక నిరుపేదకుటుంబానికి చెందిన లింగాల తిరుపతి అను నేను టీఆర్ఎస్ పార్టీలో 2001 వ సంవత్సరం నుండి అప్పటి మానాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి,నాగుర్ల వెంకన్న మరియు మోలుగూరి భిక్షపతి సారాధ్యంలో పనిచేశాను స్వరాష్ట్రసాధనలో బాగంగా ఒకసారి జైలు జీవితం గడిపాను వివిధ కేసుల్లో ఎన్నోసార్లు అరెస్టులు అయ్యాను,19 సార్లు బైండోవర్లు అయ్యాను రాష్ట్రసాధనలోభాగంగా ఎన్నోసార్లు లాటిదెబ్బలు తిన్నాను,ఎన్నో అవమానాలను బరించాను తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ఉద్యమకారులను తయారుచేసి సమైక్యవాదులకు కంటిమీదకునుకులేకుండా చేశాను.టీఆర్ఎస్ పార్టీలో 3సార్లు కౌకొండ గ్రామకమిటి అధ్యక్షునిగా ఒకసారి పరకాల మండల కార్యదర్శిగా, ఒకసారి వరంగల్ జిల్లా యూత్ ప్రధానకార్యదర్శిగా పనిచేశాను, ఇప్పుడు కొత్తగాఏర్పడ్డ నడికూడ మండలం టీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతి నిధిగా ఎన్నికయ్యాను, నాఎన్నికకు సహకరించిన

# కాంగ్రెస్ యూత్ కమిటీ ఎన్నిక



**ధర్మసాగర్, నేటిధాత్రి:** ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామ కాంగ్రెస్ యూత్ కమిటీ ని శుక్రవారం మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా మహేమ్మద్ మదర్, ఉపధ్యక్షులుగా మహేమ్మద్ అంకుస్, ప్రధాన కార్యదర్శిగా వక్కల రాహుల్, సహాయ కార్యదర్శిగా బుయ్య సాంబరాజు, కోశాధికారిగా పుట్ట పవన్ లు నియమితులయ్యారు. వీరిని ఉద్దేశించి మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీ క్యాడర్ బలంగా ఉన్నప్పుడే పార్టీ అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన న్యాయం జరుగుతుందని, సామాన్య కార్యకర్తలు సైతం ఉన్నత స్థానాలకు ఎదిగిన చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని గుర్తు చేశారు.

# సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం



**ధర్మసాగర్, నేటిధాత్రి:** సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరంలాంటిదని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య అన్నారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామానికి చెందిన వెలదండి రజితకు శుక్రవారం ఎమ్మెల్యే సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసాను కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ రంజిత్, పులా రమేష్, వెలదండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెరాస అభ్యర్థికే మద్దతు పలకాలి



**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట నేటిధాత్రి:** ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించాలని చెప్పి జమ్మికుంట మండల ఇంచార్జ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో రాష్టం సుభిక్షంగా ఉందని. కానీ.. కొంత మంది నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు. కానీ.. హుజురాబాద్ ప్రజానీకం మీ మాయ మాటలు వినరని ఈ ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెపుతారన్నారు. హుజురాబాద్ అబివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యం అవుతుందన్నారు. మీ అబద్ధాల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని.. ప్రతి ఇంటికి వెళ్తూ,వాళ్ళు చూపే ప్రేమాభిమానలు చూస్తుంటే గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుపు నల్లేరుమీద నడకే అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కరీంనగర్ కేడీసీసీబీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సర్పంచ్ పింగిలి రమాదేవి, ఉప-సర్పంచ్ సిరిసేటి అశోక్, మాజీ సర్పంచ్ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన తెరాస పార్టీ అధ్యక్షులు

  

**గూడూరు నేటిధాత్రి:** గూడూరు మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పదవి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది వెంకట కృష్ణారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతం సమిష్టి కృషితోనే సాధ్యమని మండలంలోని నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టపరిచేందుకు ఈరోజు మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అని ఎవరికి ఏ అవసరం వచ్చినా నిరంతరం మండలంలో ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఏ ప్రభుత్వం అయినా చేసిన దాఖలాలు లేవు ప్రజల్లోకి వెళ్లి కెసిఆర్ అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు చూడాలని కార్యకర్తలకు సూచించారు

# కర్మకు హాజరైన దేవేందర్ రావు



**పర్వతగిరి నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా: పర్వతగిరి మండలం కొంకపాక ఉప సర్పంచ్ రంగు రంజిత్ గౌడ్ గారి తండ్రి రంగు ఎల్లా గౌడ్ సంవత్సరిక కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బొక్కల ప్రమోద్ మాజీ సర్పంచ్ బొక్కల ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ కొంకపాక అధ్యక్షులు వర్కాల రమేష్ బాలరాజ్ భాస్కర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మండల పూర్తి స్థాయి కమిటీ



**నడికూడ నేటిధాత్రి:** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు తెరాస నడికూడ మండల పూర్తిస్థాయి కమిటీని ప్రకటించిన మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెరాస పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అదే విధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెరాస ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూనే ప్రతి ఒక్కరు పార్టీకి అండగా ఉండాలని కోరారు.

